క్లుప్తంగా

ట్రాన్స్‌ఫార్మర్ పనులు త్వరగా పూర్తిచేయాలి

పెద్దకొత్తపల్లి: రైతుల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీఈ శ్రీధర్‌శెట్టి అన్నారు. మండల కేంద్రంలో సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన విద్యుత్ కాంట్రాక్టర్ల సమావేశంలో మాట్లాడారు. రైతులు వ్యవసాయ పొలాల కోసం డీడీలు చెల్లించి, మంజూరైన రైతుల పనులను కాంట్రాక్టర్లు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. రైతులు విద్యుత్ మెటీరియల్ కోసం సబ్‌స్టేషన్ చుట్టూ తిరుగకుండా చూడాలన్నారు. రైతులకు కాంట్రాక్టర్లు పనులు చేయకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

తెలకపల్లి: రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారి ఏఓ సందీప్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మండల కేంద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 24.9 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. 30 కిలోల బస్తాకు రూ.843 చెల్లించి విత్తనాలు పొందాలన్నారు. రైతులు సంబంధిత ఏఓలను కలిసి భూమి పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు అందించి విత్తనాలు తీసుకోవాలని సూచించారు.

వాటరింగ్ డే పాటించాలి

వెల్దండ: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుండాల, చెదురుపల్లి, నగారగడ్డతండా తదితర గ్రామాల్లో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి శుక్రవారం వాటరింగ్ డేను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. హరితహారంలో నాటిన మొక్కలను రక్షించుకోవడానికి ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తున్నట్లు చెప్పారు. ఇన్‌చార్జ్ ఏపీఓ ఈశ్వర్, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

లోతు దుక్కులు తప్పనిసరి

బిజినేపల్లి: ఆరుతడి పంటలు సాగు చేసే రైతులు వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలని పాలెం కేవీకే దత్తత గ్రామ కన్వీనర్ డా.శశిభూషణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాలెం కేవీకే ఆధ్వర్యంలో మినుము పంట క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు లోతు దుక్కులపై అవగాహన కల్పించారు. మినుము పంటలో పల్లాకు తెగులు, తెల్లదోమ నివారణ చర్యలపై వివరించారు. అసోసియేట్ ప్రో.ఎస్.సుమలత, భానుశ్రీ, ఏఈఓలు పాల్గొన్నారు.

ధ్యాన జీవితం ధన్యం

కొల్లాపూర్ రూరల్: ధ్యాన జీవితం ధన్యం అని పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ధ్యాన ప్రచారం కార్యదర్శి ఆంజనేయ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎల్లూరు, బోడబండ తండా, అంజనగిరి, ఎర్రగట్టు బొల్లారం, మొలచింతలపల్లి గ్రామాల్లో ప్రజలకు ధ్యానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతినిత్యం శ్వాస మీద ధ్యాస పెట్టి ఎవరి వయస్సు ఎంత ఉందో అన్ని నిమిషాలు ధ్యానం చేయడం ఆచరించాలని సూచించారు. ధ్యానంతో విశ్వశక్తి ప్రసారం జరిగి నాడీ మండల శుద్ధి జరుగుతుందన్నారు. తలనొప్పి నుంచి క్యాన్సర్ వరకు ఎలాంటి రుగ్మతలు అయినా ధ్యానంతో తగ్గుతుందన్నారు. బాలకృష్ణారెడ్డి, తిరుపతయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశం వాయిదా

చారకొండ: మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షురాలు నిర్మల, ఎంపీటీసీలు అనివార్య కారణాలతో హాజరుకాకపోవడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీఓ జయసుధ తెలియజేశారు. తదుపరి సమావేశం తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు.

కూలీల సంఖ్య పెంచాలి

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచి పనులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ గంగమోహన్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యదర్శులు ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తూ స్వచ్ఛ సర్వేక్షణ్ 4 దఫాలుగా సర్వే నిర్వహించాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటి సమస్య, వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రవీణ్, కిషన్ పాల్గొన్నారు.

వికసించిన మే పుష్పం



కల్వకుర్తి రూరల్: సంవత్సరానికి ఒక్కసారి పూసే హేమంత పుష్పం పట్టణంలోని రాజేశ్‌చారీ ఇంట్లో వికసించింది. హేమంత పుష్పం(మే పుష్పం) సంవత్సరానికి మే మాసంలో మాత్రమే పూస్తుంది. ఈ పుష్పం ప్రత్యేకతను గుర్తించిన బడా వ్యాపారులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, సెలబ్రిటీలు లక్కీగా భావించి తమ ఇళ్లలో ఏర్పాటు చేసుకుంటారు. ఈ పుష్పాన్ని ముట్టుకోవడం అదృష్టంగా, లక్కీగా భావిస్తుంటారు. అలాంటి అరుదైన మే పుష్పం రాజేశాచారి ఇంట్లో శుక్రవారం పూసింది. చాలా మంది ఆ ఇంటికి వెళ్లి పుష్పాన్ని పరిశీలించారు.

సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమిద్దాం



అచ్చంపేటలో నివాళి అర్పిస్తున్న మహిళలు

అచ్చంపేట రూరల్: పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దేశ్యా నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని టీఎస్‌జీఓ భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి నిర్వహించారు. నిర్మల, చంద్రయ్య, మల్లేష్, పార్వతమ్మ, బుషీర, జ్యోతి పాల్గొన్నారు.

కల్వకుర్తి: సుందరయ్య వర్ధంతిని శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచినప్పటికీ సామాన్యుడిలా వ్యవహరించారని, ప్రజల కోసం బతికిన ప్రజల మనిషి సుందరయ్య అని కొనియాడారు. ఆంజనేయులు, పరశురాములు, మల్లయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: సీపీఎం అగ్రనేత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం కొల్లాపూర్‌లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పేద ప్రజల పక్షాన సుందరయ్య చేసిన పోరాటాలు ప్రతిఒక్కరికీ ఆదర్శమన్నారు. ఆయన మార్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామన్నారు. ఈశ్వర్, రాజ్‌కుమార్, రాములు, అర్జునయ్య, అమీన్, లక్ష్మీ తదితరులున్నారు.

తెలకపల్లి: పుచ్చలపల్లి సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిస్తామని సీపీఎం సీనియర్ నాయకులు చిలుకా బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు గోపస్ లక్ష్మణ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిపేట భాస్కర్, విజయ్‌గౌడ్ పాల్గొన్నారు.

తాడూరు: కార్మికవర్గ పక్షపాతి పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం మండల కార్యదర్శి కాశన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట సుందరయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భీమయ్య, కాశన్న, లక్ష్మయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బల్మూర్: మండలంలోని నర్సాయపల్లిలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ దేశ్యానాయక్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. శంకర్, శ్రీరాంనాయక్, లక్ష్మణ్, రాయుడు, భాస్కర్ పాల్గొన్నారు.



కల్వకుర్తిలో నివాళి అర్పిస్తున్న ఆంజనేయులు



కొల్లాపూర్‌లో..



తెలకపల్లిలో..

సాగునీటి ప్రాజెక్టులతో సస్యశ్యామలం చేస్తాం..



అచ్చంపేటలో మాట్లాడుతున్న గువ్వల బాలరాజు

అచ్చంపేట రూరల్: నియోజకవర్గంలోని ప్రతి ఎకరా, గుంటకు సాగు నీరు అందించేలా కృషి చేస్తానని, ఉమామహేశ్వర, చెన్నకేశవ, మద్దిమడుగు అంజన్న సాగునీటి ప్రాజెక్టులతో అచ్చంపేట ప్రాంతం సస్యశ్యామలం కానుందని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఉమామహేశ్వర ఫేజ్–1, ఫేజ్–2 ప్రాజెక్టుల నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలపడంపై శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, రైతులు సంబరాలు జరుపుకొన్నారు. ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అచ్చంపేట పట్టణంలో ప్రత్యేక వాహనంలో, భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు చిత్రపటాలకు కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడారు. అచ్చంపేట ప్రాంతం బీడు భూములకు తావులేకుండా పచ్చని పంట పొలాలతో రైతాంగాన్ని సంతోష పెట్టేందుకు సీఎం కేసీఆర్ సారథ్యంలో అచ్చంపేట ప్రాంతానికి సాగునీటి ప్రాజెక్టులను తీసుకరావడం జరిగిందన్నారు. రూ.1,534 కోట్లతో ఉమామహేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తయితే 57,200 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. కేఎల్ఐ ప్యాకేజీ 30 కొనసాగింపు లేకుండా కోర్టులో స్టే తెచ్చారన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, మనోహర్, రాజేశ్వర్‌రెడ్డి, అరుణ, రాంబాబునాయక్, మంత్రియానాయక్, సుధాకర్ పాల్గొన్నారు.

నల్లమలను కృష్ణమ్మతో తడపడమే ధ్యేయం

అమ్రాబాద్: నల్లమలకు సాగునీరు అందించడమే నాధ్యేయమని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఉమామహేశ్వర, చెన్నకేశవ, మద్దిమడుగు రిజర్వాయర్లకు క్యాబినెట్ సమావేశం ఆమోద ముద్ర వేయడంతో ఆయన కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి నల్లమల పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. రంగాపూర్ నిరంజన్‌షావలి దర్గా, రాయలగండి లక్ష్మి శ్రీచెన్నకేశవస్వామి, మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయాలను దర్శించుకుని పూజలు చేశారు. పదరలో జెడ్పీటీసీ రాంబాబునాయక్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జగపతియాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు స్వాగతం పలికి శాలువాలు కప్పి సన్మానించారు.

బీఆర్‌ఎస్ నాయకుల సంబురాలు



ఉప్పునుంతలలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఉప్పునుంతల/లింగాల/బల్మూర్/మన్ననూర్: ఉమామహేశ్వర, చెన్నకేశవ రిజర్వాయర్లు పూర్తి కావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ మన్ననూర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అంతకు ముందు అంబేద్కర్ కూడలిలో బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి పూలమాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. శ్రీరాంనాయక్, పెద్దిరాజు, రవీందర్‌రెడ్డి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లకు ఎదురుచూపులు

కోడేరు: ప్రభుత్వం ప్రతినెల వృద్ధులకు దివ్యాంగులకు, వితంతువులకు అందించే ఆసరా పింఛన్లు ఏప్రిల్ నెలకు సంబంధించిన పింఛన్లు పంపిణీ చేయకపోవడంతో లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు. దాదాపు 19 రోజులు కావొస్తున్నా పింఛన్ డబ్బులు ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు బ్యాంకుల, పోస్టాఫీసుల చుట్టూ తిరుగుతున్నామని వాపోతున్నారు. ఈ విషయమై ఎంపీడీఓ శ్రవణ్‌కుమార్‌ను వివరణ కోరగా.. త్వరలోనే పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గొల్లకురుమల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ: రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏవీఆర్‌గార్డెన్‌లో రెండో విడత గొర్రెల పంపిణీపై నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడారు. గొల్లకురుమల ఆర్థిక అభివృద్ధికి సీఎం కేసీఆర్ 75 శాతం సబ్సిడీపై గొర్రెల యూనిట్లను అందిస్తుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి, వెల్దండ, తలకొండపల్లి, ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల్ మండలాలకు చెందిన 2,263 మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను అందించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. రెండో విడతలో యూనిట్ విలువ రూ.1.75 లక్షలకు ప్రభుత్వం పెంచిందన్నారు. లబ్ధిదారులు రూ.43,750 చెల్లించి డీడీలు తీయాలన్నారు. బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్‌కార్డు, దరఖాస్తు ఫారం నింపి ఆయా మండలాల పశువైద్య అధికారులకు అందించాలన్నారు. లబ్ధిదారులు అకాల మరణం చెందితే నామినీలకే యూనిట్లను అందిస్తామన్నారు. నాగర్‌కర్నూల్ జేడీ రమేష్, రంగారెడ్డిజిల్లా జేడీ అంజిలప్ప, ఏడీ జగదీశ్వరీ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఆయా మండలాల డాక్టర్లు శ్యామ్‌సుందర్, శ్రీనాథ్, శివకుమార్, విజయ్‌కుమార్, శ్రీధర్, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకారం

కల్వకుర్తి రూరల్: పురాతన విశిష్టత కలిగిన ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండలంలోని యంగంపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విశిష్టత కలిగిన ఆలయాలను సందర్శించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. యువకులు, వృద్ధులు, మహిళలతో ముచ్చటించారు. యంగంపల్లి గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. చిరువ్యాపారులకు ఎలాంటి సమస్యలున్నా.. వారి సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తానని రాఘవేందర్ రెడ్డి చెప్పారు.

ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్

ఊర్కొండ: గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీపీ రాధా జంగయ్య అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శుక్రవారం క్రీడాపోటీలు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. గ్రామీణ స్థాయి క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు సీఎం కేసీఆర్ ఈ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లాలని ఆకాంక్షించారు. జనార్దన్‌రెడ్డి, కొమ్ము రాజయ్య, వీరారెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు 10 మంది విద్యార్థుల ఎంపిక



గౌరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు

తెలకపల్లి: ఎన్‌ఎంఎంఎస్‌కు 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు గౌరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, ఎంఈఓ చంద్రుడు శుక్రవారం తెలిపారు. గతేడాది డిసెంబర్ 18న నిర్వహించిన ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష ఫలితాల్లో గౌరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన అంజలి, రామాంజనేయులు, సంధ్య, చంద్రలేఖ, చరణ్‌తేజ్, చిన్న, నిహారిక, అక్షర, సాయితేజ, చందుసాగర్ 8వ తరగతి విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలియజేశారు. 2021–22 విద్యాసంవత్సరంలో ఈ పాఠశాల నుంచి ఏడుగురు విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపిక కాగా.. 2023 విద్యాసంవత్సరానికి 10మంది ఎంపికయ్యారన్నారు. జిల్లాలోనే గౌరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ప్రతి సంవత్సరం ఈ పరీక్ష నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి 4 సంవత్సరాల పాటు ఏడాదికి రూ.12 వేలు అందిస్తుందన్నారు. ఎంపికైన విద్యార్థులను, ఫలితాల కోసం కృషి చేసిన ఉపాధ్యాయులు వెంకటేష్, నర్సింహులు, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డిని ఎంఈఓ అభినందించారు.

మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు

కోడేరు: నర్సరీలో పెంచుతున్న హరితహారం మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ శ్రవణ్‌కుమార్ ఫీల్డ్‌అసిస్టెంట్లకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పస్పుల తదితర గ్రామాల్లో హరితహారం మొక్కలను పరిశీలించి మాట్లాడారు. వేసవి కాలం కావడంతో మొక్కలు ఎండిపోకుండా ఉపాధిహామీ కూలీలతో ప్రతిరోజూ నీరు పోసేలా చూడలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌లు మొక్కల పెంపకంపై పర్యవేక్షించాలన్నారు.

డిగ్రీ కళాశాలలో కరపత్రం ఆవిష్కరణ



ప్రచార కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్

కందనూలు: ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో 2023–24 సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లకు సంబంధించి, కొత్తగా రూపొందించిన కరపత్రాలను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డిగ్రీ కళాశాలలో 2023–24 విద్యాసంవత్సరానికి గాను నూతనంగా అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, జిల్లాలో ఎక్కడా లేని విధంగా సైన్స్ కోర్సుతో పాటు అనేక వినూత్న కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్ పూర్తయిన విద్యార్థులు దోస్త్ వెబ్ సైట్ ద్వారా కళాశాలకు వచ్చి నేరుగా అడ్మిషన్ పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'జోడో యాత్రకు అనూహ్య స్పందన'

లింగాల: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లింగాల మండలంలో నిర్వహిస్తున్న 'హాథ్ సే హాథ్ జోడో' యాత్రకు మండలంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ అన్నారు. యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని చెన్నంపల్లి, పద్మన్నపల్లిలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. మార్గమధ్యలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను కలిసిన ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిధుల కేటాయింపులు లేని ఉమామహేశ్వర ప్రాజెక్టుకు అనుమతులు వచ్చినంత మాత్రాన, పనులు జరగవని, బీఆర్‌ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా సంబరాలు జరుపుకొంటున్నారని ఆయన ఎద్దేవ చేశారు. నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రాథోడ్, లక్ష్మణ్‌నాయక్, వెంకటయ్య, వెంకటేష్, ఇందిరమ్మ, విజయలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీరోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి



కంటోనిపల్లిలో రోడ్లను పరిశీలిస్తున్న అధికారులు

వెల్దండ: మండల కేంద్రంతో పాటు కంటోనిపల్లి గ్రామాల్లో నిర్మించిన సీసీరోడ్లను నాగర్‌కర్నూల్ జిల్లా క్వాలిటీ కంట్రోలర్ డీఈ కిషన్‌సింగ్, ఏఈ ఎల్లయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మిషన్ల ద్వారా రోడ్లను పరిశీలించి నమూనాలను సేకరించారు. సీసీరోడ్ల నిర్మాణంలో సరిపడ ఇసుక, కంకర, సిమెంట్ ఎంత మోతాదులో ఉన్నాయని పరిశీలిస్తారు. ఇందులో భాగంగానే జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా వెల్దండలో రూ.30 లక్షలతో 6 సీసీరోడ్లు, కంటోనిపల్లిలో రూ.20 లక్షలతో 3 సీసీరోడ్లను నిర్మించారు. వాటిని పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో సీసీరోడ్లను నిర్మించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అనంతరం నమూనాలను సేకరించారు. వారి వెంట సర్పంచ్ రామకృష్ణ, మహేందర్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చారకొండ: మండలంలోని ఎర్రవల్లి పరిధిలోని ఎర్రవల్లి తండాలో రూ.5 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో శుక్రవారం సర్పంచ్ సాయికుమార్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. శ్రీనివాసులు, లక్ష్మమ్మ, రాంపాల్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మంగనూర్‌లో బొడ్రాయి వార్షికోత్సవం

బిజినేపల్లి: మండలంలోని మంగనూర్‌లో శుక్రవారం ఉదయం బొడ్రాయి ఉత్సవాల మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కొత్తకోట రంగమ్మ దంపతులు గ్రామంలోని 5 బొడ్రాయి రాళ్లను ప్రతిష్ఠించి వేద పండితులతో శాస్త్రోక్తంగా శనివారం పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల సందర్భంగా ముందుగా గణపతి హోమం, నాభిరాళ్ల పూజలు, బోనాల ఊరేగింపు వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

శనేశ్వరాలయంలో సినీ ఆర్టిస్టుల పూజలు



పూజలు నిర్వహిస్తున్న ఆర్టిస్టులు

బిజినేపల్లి: మండలంలోని నందివడ్డెమాన్ జేష్ఠాదేవి సమేత శనైశ్వరున్ని దర్శించుకోవడానికి ఉగ్ర సినిమా బాల ఆర్టిస్టు ఊహతో పాటు, మరికొంత మంది ఆర్టిస్టులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయమే ఆలయానికి చేరుకుని జిల్లేడు పూలు, తిలతైలాలు, పుష్పాలతో అభిషేక పూజలను ఆర్టిస్టులతో అర్చక బృందం నిర్వహించారు. అనంతరం బ్రహ్మసూత్ర శివుడికి రుద్రాభిషేకం, అర్చన, అలంకరణ వంటి పూజలు చేశారు. సినిమా ఆర్టిస్టులకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గవ్వమఠం శాంతికుమార్, ఉమ్మయ్య, సాయి సృజన్, జయంత్, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి వీఆర్‌ఏల పాలాభిషేకం



నాగర్‌కర్నూల్‌లో..

సీఎం కేసీఆర్ వీఆర్‌ఏల సర్వీసులను క్రమబద్ధీకరిస్తూ.. రెవెన్యూ శాఖలో కొనసాగించేలా వారసత్వ ఉద్యోగాల కల్పన, పదోన్నతులపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి వీఆర్‌ఏలు శుక్రవారం పాలాభిషేకం చేశారు.

– 'సాక్షి' నెట్‌వర్క్



అచ్చంపేటలో పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు



కొల్లాపూర్‌లో కార్యక్రమంలో వీఆర్‌ఏలు

సారా స్వాధీనం

కొల్లాపూర్ రూరల్: మండల పరిధిలోని సున్నపుతండా, అమరగిరి గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి సారాను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా 300 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. సారా తయారు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాల్లో హెచ్చరించారు.

తాను మరణిస్తూ.. ఇద్దరికి చూపునిచ్చి



భాగ్యలక్ష్మి (ఫైల్)

కల్వకుర్తిరూరల్: తాను మరణిస్తూ ఇద్దరికి చూపును అందించిన మహిళ గొప్పతనాన్ని పట్టణ వాసులు ప్రశంసిస్తున్నారు. పట్టణానికి చెందిన వైద్యుడు మురళీధర్ భార్య భాగ్యలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. ఈమె రెండు కళ్లను ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రికి దానం చేశారు. డాక్టర్ మురళీధర్ లయన్స్‌క్లబ్‌లో సభ్యుడిగా ఉన్నారు. ఆయనతో పాటు కుటుంబసభ్యులు ముందుకు వచ్చి నేత్రదానం చేయడంపై లయన్స్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వీఓఏల వినూత్న నిరసన



వెల్దండలో ర్యాలీ నిర్వహిస్తున్న వీఓఏలు

కొల్లాపూర్: వీఓఏల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని వీఓఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ ఆరోపించారు. కొల్లాపూర్‌లో వీఓఏల సమ్మె 33వ రోజు కొనసాగింది. నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వీఓఏలు ఆర్డీఓ హనుమనాయక్‌కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్, ఈశ్వర్ మాట్లాడారు. వీఓఏ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వీఓఏల సంఘం నాయకులు పానుగంటి నర్సింహా, లక్ష్మీ, మాధవి, అమీన్, గౌరమ్మ, వెంకటస్వామి తదితరులున్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: ఐకేపీ వీఓఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో కాలయాపన చేస్తున్నారని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత ఆరోపించారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. 33 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం సమస్యల పరిష్కారం చేయకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రం బస్‌స్టాండ్ ఆవరణలో వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 33వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఏళ్లుగా మహిళ సంఘాల బలోపేతానికి వీఓఏలుగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మహిళలు బస్టాండ్ ఆవరణలో బతుకమ్మ వేసి నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. జంగమ్మ, జాహేద, మహిపాల్, అల్లాజీ, శ్రీనునాయక్, వనిత, రవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బల్మూర్: ప్రభుత్వం ఐకేపీ వీఓఏలను వెంటనే రెగ్యులర్ చేసి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న వీవోఏల శిబిరాన్ని ఆయన శుక్రవారం సందర్శించి కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు తెలిపారు. పాండు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రాథోడ్, ఫరీదా, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయంపై హర్షం

చారకొండ: బీసీ కులాల్లో చేతివృత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలని, ఒక్కో లబ్ధిదారుడికి రూ.లక్ష ఆర్థిక సాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ నాయకులు, బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేసి, బాణాసంచా కాల్చారు. గుర్వయ్య, యాదగిరి ఉన్నారు.

విద్యార్థులకు సన్మానం

తాడూరు: చదువులో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. 10వ తరగతిలో 10 జీపీఏ సాధించిన తాడూరుకు చెందిన అశ్వినికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. క్రీడలు, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మరింత మంది విద్యార్థులను సన్మానించారు.

బహిరంగ ప్రకటన
Kalwakurthy Mandal ... Parapakula Govind S/o Ramakistaiah, aged 46 years, Occ: Business, R/o H.No.3-100, Panjugula Village, Kalwakurthy Mandal, Nagarkurnool Dist., Property ... Mortgage ...
... Residential House Plot No.53, an extent of 150 sq.yards, in sy.nos.53/AA2 & 54 (new) 53 & 54 (old), block No.12, situated within the limits of Kalwakurthy village & Mandal, Nagarkurnool Dist.
East : Plot no.54 of M.Suvarna,
West : Nehru colony,
North : Plot no.52 of G.Ram Reddy South : 20 ft road
Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760